# రహస్యం

ముద్దంశెట్టి హనుమంతరావు



పద్మరాజు ఒంటరిగా గదిలో కూచుని దీర్ఘాలోచనలో పడ్డాడు.

బైట, కుండపోతగా వర్షం కురుస్తోంది చల్లగాలి రివ్వున వీస్తోంది.

తమ్ముడు పెళ్ళి చేసుకుంటానని, ఒకటే పట్టుబడుతున్నాడు వాడి పట్టుదల [illegible] కాలేదు.

పద్మలత గదిలో అప్పుడే అడుగు పెట్టింది.

“ఏమిటండీ అట్లా ఆలోచిస్తూ కూచున్నారు!” అనుకుంటూ భర్తకి దగ్గరగా వచ్చి, అతనికి అభిముఖంగా కుర్చీలో [illegible]

"ఇంకేముంది ఆలోచించడానికి లతా? ఇప్పుడు మనల్ని యెదుర్కొన్న సమస్య మన రామం పెళ్ళి విషయమేగా! ఏం చెయ్యాలమో నాకేం పాలుపోవడం లేదు" నిరుత్సాహంగా అన్నాడు పద్మరాజు।

"ఆ విషయంలో, వూరికే బుర్ర పాడుచేసుకుంటే, ప్రయోజనం యేవిఁటి చెప్పండి? పెద్దవాళ్ళుగా మనం చెబుతాం. వాళ్లు వినకపోతే, యేం చేస్తాం? వారి దురదృష్టానికి వారిని వదిలేద్దాం."

"వాడు తెచ్చుకుంటున్న నెలజీతం, వాళ్ళిద్దరికీ సమృద్ధిగా చాలదు. అటువంటిది, మరికొన్నాళ్ళకి వాళ్ళ కుటుంబం పెరిగితే, వాడు యెట్లా బ్రతుకుతాడా, అన్నది పెద్ద సమస్య. ఈ సమస్యను వాడు అర్థం చేసుకోవడం లేదు. మరో రెండేళ్లు గడిస్తే, వాడికి ప్రమోషను దొరికే అవకాశం వుంది. అప్పుడు పెళ్ళి చేసుకుంటే, సుఖంగా జీవించగలదేమో!"

"అవి మీరు ఆలోచిస్తున్నారు. అతడి మంచిని మీరు కాంక్షిస్తున్నారు. అయితే, ఆ ఆలోచన, ఆ భయం, అతనికి లేక పోతే, మీ తప్పేవిఁటి?"

"లోకం అలా అని వూరుకోరు లతా! 'పెద్దవాడు పద్మరాజు, అనాలోచితంగా తమ్ముడికి పెళ్ళి చేసేశాడు' అంటారు సమయం వస్తే." నిర్వేదంగా అన్నాడు పద్మరాజు.

"అటువంటప్పుడు, ఆలోచిస్తూ కూచుంటే, సమస్య పరిష్కార మవుతుందా? ఎప్పుడూ కాదు. ఏదో ఒకటి తేల్చేయండి" అంది పద్మలత, కాస్త విసురుగా.

పద్మలతకి, యిటువంటి నాన్పుడు వ్యవహారం నచ్చదు. ఏ విషయంలోనైనా ఖచ్చితంగా ఒక నిర్ణయానికి రావాలంటుంది.

సరిగ్గా అదే సమయంలో రామం, గొడుగు చేతబట్టుకొని, బైటికి పోతుండటం గమనించింది పద్మలత.

"ఇదిగో రామం, ఓ మాట...." అంది, కాస్తంత గట్టిగా.

రామం గదిలోపలికి వచ్చాడు.

"ఇప్పుడెక్కడికి?" ప్రశ్నించింది పద్మలత.

"అర్జంటు పనిమీద వెడుతున్నాను వదినా!" అన్నాడు రామం.

"ఏవిఁటో ఆ అర్జంటు పని?"

"మా పెళ్ళికి మీరంతా అంగీకరించినట్టు శారదకి ఉత్తరం రాశాను వదినా! దాన్ని పోస్టుచెయ్యాలని పోతున్నాను"

పద్మరాజు షాక్ తిన్నట్టుగా తమ్ముడికేసి మౌనంగా చూసి, మళ్ళీ మొహం దించుకున్నాడు

పద్మలత।సందిగ్ధంలో పడింది.

"అయితే, నీ పట్టుదల యింకా వదులుకోలేదన్నమాట!" అంది మెల్లగా.

"మళ్ళీ మొదటికే వస్తున్నావేవిఁటి వదినా! నా నిర్ణయం యెప్పుడో చెప్పే




తానుగా! అన్నయ్యకూడా అంగీకరించి వస్తే, 'సరే' నన్నాడు మరి!" అన్నాడు రామం.

పద్మరాజు మొహం అరుణకాంతుల్ని పుంజుకుంటూ వుండటం గమనించింది పద్మలత. లోలోన ఆమెకి భయం పుట్టింది, యేం జరుగుతుందోనని. పరిస్థితిని చక్కబెట్టాలని ఆమె మొదట్నుంచీ ప్రయత్నిస్తూనే వుంది.

"మరోసారి ఆలోచించు రామం! మీ అన్నయ్య నిస్సహాయ స్థితిలో 'ఊఁ' కొట్టారు. అయితేనేం—ఇంకా ఆలోచిస్తూనే వున్నారు, తర్వాత తర్వాత నువ్వేం యిక్కట్లకు గురి అవుతావోనని. ఎందుకీ మొండి పట్టుదల చెప్పు...." అంది సౌమ్యంగానే.

పద్మలత ఆ మాటల్ని యెంత సౌమ్యంగా అన్నా, రామం మాత్రం వాటిని తేలిగ్గా తీసుకోలేకపోయాడు. అతనిలో అసహనం, అంచులు దాటింది.

"కేవలం నా మంచిని కోరి, యింత ఆలోచనల్లో పడుతున్నారంటే నేను నమ్మను. మీ ప్రమేయమేమీ లేకుండా, నాకు నచ్చిన పిల్లను పెళ్ళి చేసుకుంటున్నానని, మీకు ద్వేషంగా వుండొచ్చు. అందుకే, యీ విధంగా పన్నాగం పన్నుతున్నారు ...నా ఆఖరు నిర్ణయం చెబుతున్నాను వదినా! నా భవిష్యత్తు బాగోగుల గురించి మీరేం విచారించకండి....నా మంచి నాకు తెలుసు...." అనేసి విసురుగా వెళ్ళిపోయాడు బైటికి.

పద్మలత నిర్విణ్ణురాలయ్యింది.

పద్మరాజు కోపంతో పళ్ళు పటపట కొరికాడు.

"రాస్కెల్! ఎంత పొగరు....పట్టు తల వాడికేనేవిటి? నాకూ వుంది. ఆ పెళ్లి యెట్లా జరుగుతుందో, నేనూ చూస్తాను...." అన్నాడు ఉక్రోషంతో.

పద్మలత ఆశ్చర్యంలోంచి తేరుకొని, పరిస్థితిని పాంతం అర్థం చేసుకుంది. ఎంత అదుపులో పెట్టుకోవాలనుకున్నా, పరిస్థితులు కళ్లెంలేని గుఱ్ఱంలా పరుగెడుతూ వుంటే, ఆమెమాత్రం యేం చెయ్యగలదు?

"మీరు అనవసరంగా ఆవేశపడకండి. ఇప్పుడు మీరు యీ పెళ్ళి తప్పించాలనుకోండి....ఏదో విధమైన అపనింద వెయ్యక మానడు మీ తమ్ముడు. అతడి అర్జనకి ఆశించే, మనం యీ పెళ్లిని ఆపుతున్నామని అతడు ప్రచారం చేసినా, అందులో ఆశ్చర్యం లేదు. మీరిక మీ తమ్ముడి భవిష్యత్తును గురించి ఆలోచించడం మానేయడం మంచిది. బలవంతంగా యెవ్వర్నీ మార్చలేమన్న విషయాన్ని మర్చిపోకండి. ఆలోచించండి" అంది పద్మలత.

"సరే! వాడి ఖర్మ....అనుభవిస్తాడు. నాకేం?...." అనుకుంటూ చప్పున లేచి, ఆ గదిలోంచి వెళ్లిపోయాడు, మరో గదికేసి.

పద్మలత ఉస్సురనుకుని నిట్టూరుస్తూ, భర్తని అనుసరించింది.

రామం వివాహం, శారదతో జరిగిపోయింది. శారద, నలుగురిలో సంఘభావంతో, స్నేహభావంతో తిరగవల్సిన వ్యక్తి కాదు. ఆమెలో 'నా' అన్న అహం అధికంగా వుంది గాబట్టి, తన ఆధిక్యత ప్రతిచోటా వుండాలని కోరే మనస్తత్వం ఆమెది. అందుకే తోడికోడలు పద్మలతతో, యెక్కువరోజులు కలిసి మెలిసి వుండలేకపోయింది. వేరుకాపరం పెట్టాలని, భర్తను ప్రోద్బలపర్చింది.


రాముం విస్తుపోయాడు. అయినా, భార్య వాదివాలుకకు తయపడి, యెదురు చెప్పలేకపోయాడు. ఐరువెక్కిన హృదయం విప్పి, అన్నయ్య, వదినలతో ఓరోజు చెప్పాడు, తను వేరుకాపురం పెడుతున్నట్టు

పద్మరాజుకి చప్పున కోపం వచ్చింది గాని, భార్య ఆనాడు అన్నమాటలు గుర్తుకొచ్చి, సంభాళించుకొన్నాడు.

పద్మలత ఆశ్చర్యపోలేదు. ఎందుకూ అంటే, యీరోజు యెప్పుడో వస్తుందని, శారద వచ్చిన కొద్దిరోజులంకే ఆమె ఊహించింది. స్త్రీల మనస్తత్వం, స్త్రీలకే బాగా తెలుసు మరి!

"నీ ఇష్టంరా, రామం! నేను యే విషయంలోనూ ఆటంకపర్చను." ముక్తసరిగ అన్నాడు పద్మరాజు. లోలోన మాత్రం, తమ్ముడు విడిపోతున్నందుకు, యెంతగానో బాధపడ్డాడు.

• •




ఇప్పుడు రామం, అదే వీధిలో ఓ చిన్న ఇల్లు అద్దెకు తీసుకుని, వేరే కాపరం పెట్టాడు పద్మరాజు. తమ్ముడి సంసారానికి అవసరమైన సామాను యేర్పాటుచేశాడు. ఏవిధంగానూ తాను చింద పడకూడదని, అతని అభిప్రాయం. పాపం! తమ్ముడి సంసార జీవితం, సుఖమయంగా సాగాలని మనస్సులో కోరుకున్నాడు. అంతకంటె అతను యేం చేయగలడు?

శారద, సహజంగా ఆడంబరాలకు పోయే స్త్రీ. ఇరుగుపొరుగు స్త్రీలకంటె, తనకి పరిచయమున్న స్త్రీలకంటె, తాను ఆడంబరంగా అగుపించాలని. ఆధిక్యత గలదిగా వుండాలని ఆమె తాపత్రయం ప్రతి చేష్టలోనూ అగుపిస్తుంది. ఆ తాపత్రయంలో, ఆ ప్రయత్నంలో, ఆమె తాహతుకి మించిన ఖర్చులూ చేయాల్సి వస్తుండేది. అవి తప్పనిసరి అని ఆమెకి అనిపించేది. కాని, రామంకి ఆమె భావాలు యేమీ నచ్చేవికావు. అలాగని, ఆమెని వ్యతిరేకించే ధైర్యం లేకపోయింది అతనికి. దానికి కారణం, అతనికి భార్యపట్ల గల అనురాగమే అనొచ్చు. ఫలితంగా, రామం సంపాదిస్తున్న స్వల్ప జీతం, చాలా తక్కువనిపిస్తుండేది. ఒక్కొక్కప్పుడు రామంకి విసుగు పుడుతుండేది. భర్త విసుగు పుడుతున్నపుడంతా, శారద చిరునవ్వుతో అతన్ని మైమరపించేది.

"డబ్బు లేదని విసుగు పెంచుకుంటే యెట్లా చెప్పండి? ఇతరత్రా డబ్బు సంపాదించడానికి ప్రయత్నించాలి ..."

అంటూ రెండుమూడుసార్లు హెచ్చరించింది శారద.

శారద హెచ్చరిక, రామంలో అంతులేని ఆలోచనల్ని రేకెత్తించింది. డబ్బు సంపాదించడానికి తనేం చెయ్యాలి? తనలో తనే ప్రశ్నించుకున్నాడు. అతనికి ఒకే ఒక్క మార్గం కనిపించింది .. ప్రయివేట్లు చెప్పడం! తన ఆలోచనని భార్యతో చెప్పాడు. ఆమె ఎంతో సంతోషించింది. భర్త యెంతగా శ్రమపడాల్సి వస్తుందో, ఆమె ఆలోచించలేదు. అసలు, ఆ ఆలోచనే ఆమెకి లేదు. ఆమెకి కావల్సింది, కేవలం ఆమె ఆడంబరమే!

రామం, రెండు ట్యూషన్లు కుదుర్చుకున్నాడు. రాత్రి పదిగంటలకు గాని, ఇల్లు చేరుకోడు. అయినా, అతనికో తృప్తివుంది — తనకి అవసరమయ్యే డబ్బు సంపాదించగలుగుతున్నందుకు.

అవసరమైనంత విశ్రాంతి లేకపోతే, మనిషి ఆరోగ్యంగా ఎట్లా వుండగలడు? అదే జరిగింది రామం విషయంలో. పరిశ్రమ అధికమై, అతనికి ఆరోగ్యం దెబ్బతింది. మంచం పట్టేశాడు. మనిషి బల్లిలా అయిపోయాడు.

పద్మరాజు తమ్ముణ్ణి ఆ స్థితిలో చూసి, కంట తడిబెట్టుకున్నాడు. తమ్ముడు ఎందుకు అట్లా అయిపోయాడో, తెలుసుకున్నాక, అతని హృదయం మరింత క్షోభించింది.

''రామం, నీకు డబ్బు అవసరమైతే, నన్ను అడగలేకపోయావురా? ఎప్పుడు నీకు కాదన్నానని? ఎందుకిలా రాత్రింబవళ్ళు శ్రమించి ఆరోగ్యం పాడు చేసుకున్నావు?'' బాధపడుతూ అన్నాడు పద్మరాజు.

రామం జవాబు చెప్పలేదు. జవాబు చెప్పడానికేమీ లేదనిపించింది. దిగులుగా అన్నయ్యకేసి చూశాడు. అంతలో శారద అందుకుంది.

''ఇప్పుడేమైపోయిందని, అంత బాధపడిపోవడమండీ? మనుషులన్నాక, అనారోగ్యం రాకుండా వుంటుందా? మనమేం దేవతలమా? కష్టించడం ఎప్పుడూ తప్పు కాదండీ! ఒకర్ని యాచించడంకంటె, కష్టించడమే శ్రేయస్కరం....'' అంది విసురుగా.

శారద మాటలు, చాలా వాడిగా పద్మరాజు గుండెల్లో గుచ్చుకున్నాయి. మరింకేమీ మాట్లాడలేదు. ఏం అనడానికీ, అది సమయం కాదనిపించింది.

''రామం! నువ్వేం అధైర్యపడకు. డాక్టరుతో నేను మాట్లాడతానులే. ఏ విషయాన్నీ మనస్సులో పెట్టుకుని దిగులు పడకు....వస్తా'' అంటూ వెళ్ళిపోయాడు పద్మరాజు.

రామం, ఆలోచనల్లో పడ్డాడు. ఆనాడు అన్నయ్య, వదిన చెప్పినమాటలు చాలా విలువైనవని ఇప్పుడు గ్రహించాడు. మనిషి నిజమైనా, మాట నిజమైనా, తరుణం మించిపోయాకనే గ్రహింపత

వస్తుంది. నీరసంగా లోలోన నవ్వుకున్నాడు రామం. అయినా, తన దురదృష్టాన్ని యెవరు చెరిపేయగలరు? తన అదృష్టమే బావుండి వుంటే, అప్పట్లో అన్నయ్య మాటల్నే వినేవాడు.... ఒకవేళ వినకపోయినా, శారదలాంటి భార్య దొరికి వుండేది కాదు.... అనుకున్నాడు మళ్లీ. తను యీ స్థితికి రావడానికి పూర్తిగ శారదే కారణమని, యిప్పుడు విశ్వసిస్తున్నాడు.

డాక్టరు ఎంత మంచి మందులిస్తున్నా, రామం తేరుకోవడం లేదు సరిగదా, మరింత నీరసించిపోతున్నాడు క్రమంగా. అతనికి జీవితంమీద ఆశ పోయింది, ఆలోచనలే మిగిలాయి.

డాక్టరు పద్మరాజుతో చెప్పేశాడు, రామం మరి కోలుకోలేడని, అతడు గుండె జబ్బుతో తీసుకుంటున్నాడని, యెప్పుడో హఠాత్తుగ గుండె ఆగి పోతుందని.

పద్మరాజు హృదయభారంతో ఓ నిట్టూర్పు విడిచాడు. అతని కళ్ళు చెమ్మగిల్లాయి. అతనికి తెలుసు, రామంకి గుండె బలహీనమని. అందుకే వివాహం చెయ్యడంలో జాప్యం చేశాడు. రహస్యం వాళ్ళ నాన్నగారు ఒక్క ప రాజుకే చెప్పారు. ఆ రహస్యాన్ని ప రాజు తన గుండెల్లో దాచుకున్నా అర్ధాంగి పద్మలతకుకూడా చెప్పలే విధిమీద భారాన్ని వదిలేసి, ఒక ప్రే కుడిలా చూస్తున్నాడు అంతే!

ఓరోజు రాత్రి తొమ్మిదింటికి, శా దతో మాట్లాడుతూన్న రామం, హ త్తుగ గుండె ఆగి వూరుకున్నాడు. శార గొల్లుమన్నది. ప్రక్కింటాయన డాక్ట తీసుకొచ్చాడు. డాక్టరు పెదవి విరిచి వె పోయాడు. శారద భర్తను కళ్ళప్పగిం చూస్తూ యెంతోసేపు మౌనంగా వుం పోయింది.

పద్మరాజు, పద్మలత వచ్చి రామ భౌతికదేహాన్ని చూసి, వలవల యేడ శారు.

రామం చనిపోయాకకూడా, పద్మరా తన హృదయంలో దాచుకున్న రహ స్యాన్ని యెవ్వరితోనూ చెప్పలేదు. చెప దల్చుకోలేదు. చెప్పి, నలుగురి విమర్శ లకు గురి కాదల్చుకోలేదు. ఆ గుండెల్లో పదిలంగా ఉండిపోయింది, ఆ రహస్యం

